క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

జగిత్యాలరూరల్: తక్కళ్లపల్లి 11 కేవీ ఫీడర్‌లో మరమ్మతు దృష్ట్యా శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఏఈ సుందర్ తెలిపారు. తక్కళ్లపల్లి, అనంతారం, గుట్రాజ్‌పల్లి గ్రామాల్లో ఉండదన్నారు.

విగ్రహ ప్రతిష్ఠ

రాయికల్: కట్కాపూర్ గ్రామంలో పోచమ్మ, సార్గమ్మ, కట్ట మైసమ్మ, మారెమ్మ, మహాలక్ష్మి, తాతమ్మల విగ్రహ ప్రతిష్ఠాపన గురువారం కన్నుల పండువగా నిర్వహించారు.

ఆయిల్‌పాం సాగుపై అవగాహన



రైతులకు అవగాహన కల్పిస్తున్న అధికారి

మల్యాల: ముత్యంపేట గ్రామంలో గురువారం మండల వ్యవసాయాధికారి కె.చంద్రదీపక్ ఆధ్వర్యంలో రైతులకు ఆయిల్‌పాం సాగుపై అవగాహన కల్పించారు. ఆయిల్‌పాం సాగు ప్రాముఖ్యం, వివరాలు, దిగుబడి, మార్కెటింగ్ అంశాలను వివరించారు. ఏఈవో కారుణ్యకుమార్, లోహియా కంపెనీ ప్రతినిధి నిమ్మ అనిల్ పాల్గొన్నారు.

ఎల్‌ఆర్‌ఎస్ గడువు పొడిగింపు

రాయికల్: బల్దియాలో ఎల్‌ఆర్‌ఎస్‌కు ప్రభుత్వం ఈనెల 3 వరకు గడువు పొడిగించినట్లు మున్సిపల్ కమిషనర్ మనోహర్‌గౌడ్ తెలిపారు.

ఆస్తి పన్ను..

మెట్‌పల్లి: 2025–26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆస్తి పన్నును చెల్లించేవారికి కల్పించిన ఐదు శాతం రాయితీని ప్రభుత్వం ఈనెల 7 వరకు పొడిగించిందని కమిషనర్ మోహన్ తెలిపారు.

అర్హులకే ఇందిరమ్మ ఇళ్లు



గుండంపల్లిలో సర్వే పర్యవేక్షిస్తున్న ఎంపీడీవో

మల్లాపూర్: అర్హులైన లబ్ధిదారులకు మాత్రమే ఇందిరమ్మ ఇళ్లను కేటాయించేలా క్షేత్రస్థాయిలో పారదర్శకంగా సర్వే జరుగుతుందని ఎంపీడీవో శశికుమార్‌రెడ్డి అన్నారు. గురువారం గుండంపల్లిలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే తీరును పరిశీలించారు. నాయకులు అంతడుపుల నర్సయ్య, పంచాయతీ కార్యదర్శి నోముల నారాయణ రెడ్డి, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

నైపుణ్యాలుంటేనే ఉద్యోగాలు

జగిత్యాలఅగ్రికల్చర్: నైపుణ్యాలుంటేనే కంపెనీలు ఉద్యోగాలిస్తాయని వరంగల్ క్యామెట్ ఇనిస్టిట్యూట్ డైరెక్టర్ డాక్టర్ డి.మురళీధర్ అన్నారు. పొలాస వ్యవసాయ కళాశాలలో గురువారం విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధిపై శిక్షణ ఇచ్చారు. కళాశాల ప్రొఫెసర్లు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభ వెలికితీస్తా

వెల్గటూర్: ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీస్తానని వైద్య సతీశ్ అన్నారు. ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకుడు గంప నాగేశ్వరరావు పర్యవేక్షణలో ఇంపాక్ట్ జాతీయ ఉపాధ్యక్షుడు డా.ఆదినారాయణరెడ్డి మైండ్‌సెట్ ఎక్స్‌పర్ట్ ఆధ్వర్యంలో ట్రైన్ ద ట్రైనర్ వర్క్‌షాప్ 187వ బ్యాచ్ విజయవంతంగా ట్రైనింగ్ ముగించుకొని అటెండెన్స్, అసైన్‌మెంట్స్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వైద్య సతీశ్ ఇంపాక్ట్ ఫౌండేషన్ ట్రైన్ ద ట్రైనర్ వర్క్‌షాప్ సర్టిఫికెట్‌ను గంప నాగేశ్వరరావు చేతుల మీదుగా అందుకున్నారు.

తెలంగాణ కుల గణనతోనే కేంద్రం దిగి వచ్చింది

జగిత్యాల: తెలంగాణ కుల గణనతోనే కేంద్రం దిగి వచ్చిందని మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి అన్నారు. గురువారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సీఎం రేవంత్‌రెడ్డి, రాహుల్‌గాంధీ, మంత్రి పొన్నం ప్రభాకర్, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

క్షీరాభిషేకం

పెగడపల్లి: పార్లమెంట్‌లో బీసీ కుల గణన బిల్లు ప్రవేశపెట్టి పార్లమెంట్‌లో ఆమోదం పొందడంతో మండల కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌గౌడ్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.



కోరుట్ల/కోరుట్ల రూరల్: సీపీఎం ఆధ్వర్యంలో..



జగిత్యాలజోన్: జెండా ఎగరేసిన ఎల్‌ఐసీ ఏజెంట్స్ అసోసియేషన్ నాయకులు



జగిత్యాలటౌన్: ప్రజాసంఘాల కార్యాలయం వద్ద..

ఘనంగా మేడే వేడుకలు

ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని జిల్లాలో గురువారం ఘనంగా నిర్వహించుకున్నారు. కార్మిక సంఘాల నాయకులు జెండా ఆవిష్కరించి నినాదాలు చేశారు. తమ హక్కుల సాధన కోసం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. గ్రామ పంచాయతీ కార్మికులు, సీపీఐ, సీఐటీయూ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



కథలాపూర్: భూషణరావుపేటలో అరుణ పతాకం ఆవిష్కరిస్తున్న కార్మిక సంఘం జిల్లా నాయకులు



సారంగాపూర్: నినాదాలు చేస్తున్న పంచాయతీ కార్మికులు



జగిత్యాలఅగ్రికల్చర్: జెండా ఆవిష్కరిస్తున్న కార్మిక సంఘం నాయకులు



పెగడపల్లిలో కార్మికుల ర్యాలీ



ధర్మపురిలో కార్మికులకు మజ్జిగ పాకెట్లు అందిస్తున్న న్యాయవాదులు



మల్యాలలో నినాదాలు చేస్తున్న కార్మికులు



మెట్‌పల్లి: మున్సిపల్ ఆవరణలో పాల్గొన్న కార్మికులు



ఇబ్రహీంపట్నంలో నినాదాలు చేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికులు

‘పది’లో ‘ప్రైవేటు’ విద్యార్థుల ప్రతిభ



కొలిచాల సుష్మిత



పడాల భావన



మహ్మద్ అబ్దుల్ అజీమ్



అతినేని భార్గవి



సుబియ జరిన్



కాముని జ్యోతిర్మయి



సహస్ర

జగిత్యాల: ప్రభుత్వం ప్రకటించిన పదోతరగతి ఫలితాల్లో జగిత్యాల ప్రైవేటు పాఠశాలలకు చెందిన విద్యార్థులు ప్రతిభ కనబర్చారు.

సిద్ధార్థ విద్యాసంస్థల్లో..

సిద్ధార్థ విద్యాసంస్థలైన జ్యోతి, మానస, సూర్య స్కూల్స్‌కు చెందిన విద్యార్థులు సత్తా చాటారు. 589 మార్కులతో సాయి స్వీకృత్ రాష్ట్రంలో ర్యాంక్ సాధించాడు. 12 మంది 580 మార్కులకు పైగా, 33 మంది 570, 94 మంది 550, 262 మంది 500 మార్కులకు పైగా సాధించారు. ఈ విద్యాసంవత్సరంలో 75 శాతానికి పైగా విద్యార్థులు 500 మార్కులు సాధించి జిల్లాకే గర్వకారణంగా నిలిచారు. డైరెక్టర్లు శ్రీధర్‌రావు, హరిచరణ్‌రావు, మౌనికరావు, రజితరావు విద్యార్థులను అభినందించారు.

శ్రీచైతన్య స్కూల్‌లో..

శ్రీచైతన్య హైస్కూల్‌లో విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి రికార్డు సాధించారు. కొలిచాల సుష్మిత 573, పడాల భావన 568, మహ్మద్ అబ్దుల్ అజీమ్ 558, అతినేని భార్గవి 557, సుబియ జరిన్ 552, కాముని జ్యోతిర్మయి 550 మార్కులు సాధించారు. డైరెక్టర్ గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రతీ ఒక్క విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ చూపి ఫలితాలు సాధించామన్నారు. కరస్పాండెంట్ గంగారెడ్డి, ప్రిన్సిపాల్ గంగాధర్, వైస్ ప్రిన్సిపాల్ శ్రీదేవి విద్యార్థులను అభినందించారు.



సిద్ధార్థ విద్యార్థులను అభినందిస్తున్న డైరెక్టర్లు

తక్షిల స్కూల్‌లో..

కృష్ణానగర్‌లోని తక్షిల పాఠశాల విద్యార్థులు జయకేతనం ఎగరేశారు. జొన్నల శశాంక్ 579, అద్వైతన్య 570, వర్ష 556, సంజన 554, యశస్విని 548, సందీప్ 544, శరణ్య 534, వైశాలి 528, క్షేత్రశ్రీ 526, వైష్ణవి 526, సిద్ధార్థ 514, సాయిహర్షిత్ 506, సాయిష్ 500 మార్కులు సాధించారు. ప్రిన్సిపాల్ జగన్మోహన్ అభినందించారు.



తక్షిల పాఠశాల విద్యార్థులతో ప్రిన్సిపాల్

అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో..

అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో సహస్ర 585, నేహా 583, మణికృష్ణ 579, శ్రేయస్ 578 మార్కులు సాధించారు. అల్ఫోర్స్ అధినేత నరేందర్‌రెడ్డి అభినందించారు.



విద్యార్థులను అభినందిస్తున్న కలెక్టర్

అభినందన

జగిత్యాలరూరల్: కండ్లపల్లి మోడల్ స్కూల్ విద్యార్థులు పదోతరగతి ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించడంతోపాటు 24 మంది 550కి పైగా మార్కులు సాధించారు. వారిని గురువారం సాయంత్రం కలెక్టర్ సత్యప్రసాద్, డీఈవో రాము అభినందించారు.

ఒత్తిడికి గురి చేయొద్దు

కోరుట్ల: తల్లిదండ్రులు విద్యార్థులను ఒత్తిడికి గురి చేయొద్దని ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ అన్నారు. పదోతరగతి పరీక్షా ఫలితాలు వచ్చిన సందర్భంగా విద్యార్థులతో కాన్ఫరెన్స్ ఫోన్ కాల్‌లో మాట్లాడారు. విద్యార్థులు, తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలిపారు.

సన్మానం

సారంగాపూర్: బీర్‌పూర్ మండలం తుంగూర్ గ్రామానికి చెందిన బుస హర్ష అనే విద్యార్థి తుంగూర్ ఉన్నత పాఠశాలలో చదివి పదోతరగతిలో 575 మార్కులు సాధించగా.. డీఈవో రాము సన్మానించారు.

బట్టపల్లి గ్రామానికి చెందిన విద్యార్థులు 500 మార్కులు సాధించగా.. గ్రామస్తులు, మాజీ సర్పంచ్ అర్రె లక్ష్మి, ప్రేమానందం, మల్లేశం తదితరులు సన్మానించారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే అత్యుత్తమ ఫలితాలు



సారంగాపూర్ ఉన్నత పాఠశాల టాపర్‌ను సన్మానిస్తున్న ఎంఈవో కిషోర్

సారంగాపూర్: ప్రభుత్వ పాఠశాలల్లోనే పదోతరగతిలో ప్రైవేటుకు దీటుగా మెరుగైన ఫలితాలను విద్యార్థులు సాధించారని సారంగాపూర్ ఎంఈవో బుగ్గారపు కిషోర్ అన్నారు. గురువారం సారంగాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో స్కూల్ టాపర్ అల్లెపు రాజవర్ధన్‌ను ఘనంగా సన్మానించారు.

సారంగాపూర్ మండల కేంద్రంలో సమ్మర్ క్యాంపును ఎంఈవో ప్రారంభించారు. 15 రోజులపాటు విద్యార్థులకు క్రీడలు, ఆంగ్లం, గణితంపై శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు.

గమ్యం చేరేవరకూ శ్రమించాలి



రేగుంటలో టాపర్లను సన్మానిస్తున్న రంగు రామాగౌడ్

మల్లాపూర్: విద్యార్థులు గమ్యం చేరేవరకూ తీవ్రంగా శ్రమించాలని సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు రంగు రామాగౌడ్ అన్నారు. బుధవారం రేగుంటలో జెడ్పీ హైస్కూల్ ఎస్సెస్సీ ఫలితాల్లో 100 శాతం ఉత్తీర్ణతతో టాపర్లుగా నిలిచిన విద్యార్థులను సన్మానించారు. మహమ్మద్ సాకిర్(543), వేముల కవిత(505)ను అభినందించారు. మాజీ సర్పంచులు నిమ్మల భూమారెడ్డి, రంగు రామాగౌడ్, నాయకులు కాలసాని రాజన్న, సురకంటి తిరుపతిరెడ్డి, ఏనుగు రాములు తదితరులు పాల్గొన్నారు.

సత్తా చాటిన హైస్కూల్ విద్యార్థులు



విద్యార్థులకు సన్మానం

మేడిపల్లి: పదోతరగతి ఫలితాల్లో పీఎంశ్రీ వెంకట్రావుపేట హైస్కూల్ విద్యార్థులు సత్తా చాటారు. చిలివేరి విదుషా 568 మార్కులతో ఉమ్మడి మేడిపల్లి మండల టాపర్‌గా నిలిచింది. బొమ్మవరపు అక్షయ, ఎనుగంటి ఆకాంక్ష 546 మార్కులు, 13 మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించారు. మండల విద్యాధికారి యాళ్ల మధుసుధన్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాళ్లబండి రవీందర్‌రెడ్డి, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు, వారి తల్లిదండ్రులను సన్మానించారు. భీమారం హైస్కూల్‌కు చెందిన చింతకింద శ్రీజ 540, పుప్పాల రచన 531ను మండల విద్యాధికారి అభినందిచారు.

వరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

ధర్మపురి: వరి కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని విప్ లక్ష్మణ్‌కుమార్ అన్నారు. నేరెల్ల గ్రామంలో ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.

వైద్యశిబిరానికి స్పందన

ధర్మపురి: మున్సిపల్ కార్యాలయంలో ఆవరణలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్యశిబిరానికి స్పందన లభించింది. కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శిబిరాన్ని విప్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

మహిళా సాధికారతపై అవగాహన



కోరుట్ల: జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహిళా సాధికారత బృందం పట్టణంలో గురువారం అర్బన్ సెక్టర్ సమావేశం నిర్వహించారు. గర్భస్థ లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరమని, బాలురతోపాటు బాలికలను సమానంగా పోషించాలన్నారు. మహిళా సాధికారతపై వివరించారు. గౌతమి, స్వప్న, సీడీపీవో మణెమ్మ, సూపర్‌వైజర్ భారతి, అనురాధ తదితరులు పాల్గొన్నారు.



జగిత్యాల: కోరుట్ల పట్టణంలోని ఉద్యానవనంలో చిన్న పిల్లలు ఆడుకునే స్లైడర్ విరిగిపోయింది. అధికారులు కనీసం పట్టించుకోవడం లేదు. మున్సిపల్ అధికారులు స్పందించి పిల్లలు ఆడుకునే స్లైడర్‌ను బాగు చేయించాలని కోరుతున్నారు.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి ‘సాక్షి’ కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9705346639, 9440061630, 9705346643

వేసవి శిక్షణ శిబిరం సద్వినియోగం చేసుకోవాలి



పెగడపల్లిలో శిక్షణ శిబిరం ప్రారంభిస్తున్న అధికారులు

పెగడపల్లి: వేసవి శిక్షణ శిబిరాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరారు. మండల కేంద్రంలోని విద్యావనరుల కేంద్రంలో యంగ్ ఇండియా సమ్మర్ క్యాంపు శిక్షణ శిబిరాన్ని గురువారం అధికారులు ప్రారంభించారు. యోగా, కరాటే, డ్రాయింగ్, ఇండోర్, ఔట్ గేమ్స్ తదితర వాటిపై శిక్షణిస్తారు. హాజరైన విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పుస్తకాలు పంపిణీ చేశారు. ఎంపీవో సులోచన, ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి, తహసీల్దార్ రవీందర్, ఉపాధ్యాయులు, ఎంఆర్పీలు పాల్గొన్నారు.

ప్రోత్సహించాలి

మల్యాల: విద్యార్థులు సమ్మర్ క్యాంపును సద్వినియోగం చేసుకునేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని మండల విద్యాధికారి నీలగిరి జయసింహారావు అన్నారు. మండల కేంద్రంలోని జిల్లాపరిషత్ బాలుర ఉన్నత పాఠశాలతోపాటు తక్కళ్లపల్లి జిల్లాపరిషత్ పాఠశాలలో గురువారం విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత యంగ్ ఇండియా సమ్మర్ క్యాంపును ప్రారంభించారు. మే 1 నుంచి 15 వరకు ఉదయం 7 గంటల నుండి 10 గంటల వరకు ఉచిత శిక్షణిస్తారన్నారు.

మేడిపల్లి: వల్లంపల్లి హైస్కూల్‌లో పీఈటీ లక్ష్మణ్ ఆధ్వర్యంలో సమ్మర్ క్యాంప్ నిర్వహించారు. వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, క్యారం, చెస్, రాత నైపుణ్యం, కంప్యూటర్ శిక్షణివ్వనున్నట్లు తెలిపారు.

కథలాపూర్: ఊట్‌పెల్లి గ్రామంలో వేసవికాలం ఉచిత వాలీబాల్ శిక్షణ తరగతులు గురువారం రాత్రి ప్రారంభించారు.

బుగ్గారం: వేసవికాలం ఉచిత శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంఈవో వెంకటేశ్వర్లు సూచించారు. ఉమ్మడి బుగ్గారం జిల్లాపరిషత్ పాఠశాలలో శిబిరాన్ని ప్రారంభించారు.

వెల్గటూర్: వేసవికాలం ఉచిత శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఏఎంసీ చైర్మన్ గోపిక, ఎంఈవో రాంచంద్రం అన్నారు. ఉమ్మడి వెల్గటూర్ మండలం వెల్గటూర్, ఎండపల్లి, గుల్లకోట జెడ్పీ హైస్కూళ్లలో వాలీబాల్, హ్యాండ్‌బాల్, అథ్లెటిక్ వేసవి ఉచిత శిక్షణ శిబిరాలను ప్రారంభించారు.

రాయికల్: భూపతిపూర్ గ్రామంలో జిల్లా యూత్ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో వాలీబాల్ వేసవి శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు.

మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం



కథలాపూర్‌లో ప్రధాని చిత్రపటానికి క్షీరాభిషేకం చేసిన బీజేపీ నాయకులు

కథలాపూర్: మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో గురువారం ప్రధాని మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. దేశంలో జనాభా లెక్కలతోపాటు కులగణన చేపడతామని మోదీ నిర్ణయం తీసుకోవడంపై సంతోషం వ్యక్తం చేశారు. మల్యాల మారుతి, దయ్యె లక్ష్మీనర్సయ్య, కాసోజి ప్రతాప్, కథలాపూర్ మహేశ్, నరెడ్ల రవి, అనిల్‌రెడ్డి, కోరుట్ల రాజేశ్, శ్రీకర్, చారి పాల్గొన్నారు.

మేడిపల్లి: మండల కేంద్రంలో బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు కోడిపెల్లి గోపాల్‌రెడ్డి, కరీంనగర్ పార్లమెంట్ కోకన్వీనర్ క్యాతం దశరథరెడ్డి, జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి కరండ్ల మధుకర్, తాజా మాజీ సర్పంచులు కాటిపల్లి జగన్‌రెడ్డి, కాచర్ల సురేశ్, తొటి తిరుపతి రెడ్డి, మామిడి ధర్మారెడ్డి, క్యాతం మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

మెట్‌పల్లి: పట్టణంలోని బీజేపీ కార్యాలయం వద్ద ప్రధాని చిత్రపటానికి నాయకులు క్షీరాభిషేకం నిర్వహించారు. చిట్నేని రఘు, చెట్లపల్లి సుఖేందర్, బొడ్ల రమేశ్, ఏలేటి నరేందర్‌రెడ్డి, గుంటుక సదాశివ్, చింతల శ్రీకర్ తదితరులున్నారు.

మల్యాల: జనాభా లెక్కలతోపాటు కుల గణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంపై హర్షం వ్యక్తం చేస్తూ మండల కేంద్రంలోని అంగడిబజార్‌లో మోదీ చిత్రపటానికి బీజేపీ మండలాధ్యక్షుడు గాజుల మల్లేశం ఆధ్వర్యంలో క్షీరాభిషేకం నిర్వహించారు. బింగి వేణు, బొబ్బిలి వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాలటౌన్: సామాజిక న్యాయం కోసమే కేంద్ర ప్రభుత్వం జన గణనతోపాటు కుల గణన చేపట్టేందుకు నిర్ణయం తీసుకుందని భారత్ సురక్షా సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏసీఎస్ రాజు అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. చిట్ల గంగాధర్, పుప్పాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఏడీఈగా అదనపు బాధ్యతలు

కోరుట్ల రూరల్: పట్టణ విద్యుత్ సబ్ డివిజన్ ఏడీఈగా బి.రఘుపతి గురువారం అదనపు బాధ్యతలు స్వీకరించారు. పట్టణ ఏడీఈగా ఉన్న ఆంజనేయరావు దీర్ఘకాలిక సెలవుపై వెళ్లగా.. ఆయన స్థానంలో కథలాపూర్, మేడిపెల్లి ఏడీఈగా పని చేస్తున్న రఘుపతికి అదనపు బాధ్యతలిచ్చారు.